క్లుప్తంగా

ఆర్యవైశ్య కమ్యూనిటీ హాల్‌కు రూ.20లక్షలు మంజూరు



మంజూరు పత్రం అందజేస్తున్న శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : మునుగోడు ఉపఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చండూరులో ఆర్యవైశ్య కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తన సీడీఎఫ్ నిధుల నుంచి రూ.20లక్షలు మంజూరు చేసి ప్రొసీడింగ్ పత్రాన్ని శనివారం పట్టణంలో ఆర్యవైశ్య సంఘం నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం నాయకులు గుత్తాను సన్మానించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వనమా వెంకటేశ్వర్లు, యామ దయాకర్, అదనపు ప్రధాన కార్యదర్శి లక్షిశెట్టి శ్రీనివాస్, జానయ్య, సంజయ్, చంద్రశేఖర్ ఉన్నారు.

పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తు చేసుకోవాలి

కట్టంగూర్ : ఐదెకరాల లోపు భూమిని కలిగి, జాబ్‌కార్డు ఉన్న మండలంలోని ప్రతి ఎస్సీ, ఎస్టీ, చిన్న సన్నకారు రైతులు పండ్ల తోటల పెంపకానికి రాయితీ పొందేందుకు ఈనెల 31లోపు ఎంపీడీఓ కార్యాయంలో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ పోరెళ్ల సునీత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఓటు హక్కు ఒకే చోట కలిగి ఉండాలి

చండూరు : ఓటర్లు ఓటు హక్కును ఒకే చోట మాత్రమే కలిగి ఉండాలని తహసీల్దార్ అర్చనారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన అఖిలపక్ష పార్టీల నాయకుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఓటర్ నమోదు అనేది నిరంతర ప్రక్రియ అని, ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఓటరు జాబితాలు పారదర్శకంగా ఉంటాయన్నారు. అనంతరం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో ఉండే వ్యక్తులకు గ్రామాల్లో ఓటు హక్కు కల్పించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. సమావేశంలో సీనియర్ అసిస్టెంట్ సైదులు, అధికారులు ప్రవీణ్, శ్రీజన్, శ్రీను, ప్రభాకర్, నాయకులు బొడ్డు వెంకటేశ్వర్లు ప్రభుదాస్ పాల్గొన్నారు.

కాంట్రాక్టు వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలి

నల్లగొండ టౌన్ : ఎస్‌బీఐలో పనిచేసే కాంట్రాక్టు వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలని జాతీయ కాంట్రాక్టు కార్మిక సంఘాల సమాఖ్య గౌరవాధ్యక్షుడు మేడి పాపన్న డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో నిర్వహించిన ఎస్‌బీఐ కాంట్రాక్టు వర్కర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విలీనమైన బ్యాంకులన్నింటిలో కాంట్రాక్టు వర్కర్స్‌ను రెగ్యులరైజ్ చేసిన విధంగా ఎస్‌బీహెచ్ నుంచి ఎస్‌బీఐలోకి విలీనమైన కాంట్రాక్టు వర్కర్లను కూడా రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఆకుల శ్రీనివాస్, ఎడవెల్లి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

పందిరి యాదమ్మ మృతికి పలువురి సంతాపం



యాదమ్మ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే లింగయ్య

నకిరేకల్ : పట్టణానికి చెందిన మాజీ జెడ్పీటీసీ, రిటైర్డ్ ఉపాధ్యాయురాలు పందిరి యాదమ్మ (74) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో ఆమె మృతదేహాన్ని శనివారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, టీపీసీసీ నేతలు దైద రవీందర్, ప్రసన్నరాజ్, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి వేర్వేరుగా సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారిలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అంజయ్య, సీపీఎం మండల, పట్టణ కార్యదర్శులు వెంకట్‌గౌడ్, వెంకటేశ్వర్లు, యూటీఎఫ్ నాయకులు మధుసూదన్‌రెడ్డి, నర్సింహ్మమూర్తి, తిరుమలయ్య తదితరులు ఉన్నారు.

మూసీ లీకేజీల నివారణకు చర్యలు చేపట్టాలి

కేతేపల్లి : మూసీ ప్రాజెక్టు గేట్ల లీకేజీ నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు వేదాసు శ్రీధర్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన పలువురు కాంగ్రెస్ నాయకులతో కలసి మూసీ ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 35వేల ఎకరాలకు సాగు నీరందించే ప్రాజెక్టు నిర్వహణకు అవసరమైన నిధుల కేటాయింపు, సిబ్బందిని నియమించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఆయన వెంట కేతేపల్లి పీఏసీఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, కౌన్సిలర్ గాజుల సుకన్య, జలందర్‌రెడ్డి, రాజు, సైదులు జ్యోతిబస్ తదితరులు ఉన్నారు.

చినుకు పడితే చిత్తడే

- మున్సిపాలిటీ శివారు కాలనీల్లో కానరాని సీసీరోడ్లు
- వారం రోజులుగా కురుస్తున్న వర్షంతో బురదమయంగా మారిన మట్టిరోడ్లు
- ఇబ్బందులు పడుతున్న పలు కాలనీల ప్రజలు



కృష్ణవేణి కాలనీలో చిత్తడిగా మారిన మట్టి రోడ్డు



సూర్యవంశీ కాలనీలో..



స్వాతంత్ర్య సమరయోధుల కాలనీలో..

నల్లగొండ టూటౌన్ : నీలగిరి మున్సిపాలిటీ శివారు కాలనీల్లోని పలు వీధుల్లో సీసీరోడ్ల నిర్మాణం లేకపోవడంతో చినుకు పడితే చిత్తడి చిత్తడిగా మారుతున్నాయి. నాలుగు రోజులుగా ముసురువర్షం కురుస్తుండడంతో మట్టి రోడ్లన్నీ బురదమయంగా మారడంతో ఆయా కాలనీల ప్రజలు రాకపోకలకు తీవ్ర అవస్థలు పడుతున్నారు. పట్టణంలోని డీవీకే రోడ్డు సూర్యవంశీకాలనీ, పానగల్ రోడ్ శ్రీరాంనగర్ కాలనీ, దుప్పలపల్లి రోడ్డులోని కృష్ణవేణి కాలనీ, మునుగోడు రోడ్డులోని హౌజింగ్‌బోర్డు కాలనీలలో కొన్ని వీధుల్లో ఇప్పటికి సీసీరోడ్ల నిర్మాణాలు జరగలేదు. దీంతో మట్టి రోడ్లు గుంతలమయంగా మారి వర్షపు నీరు నిలుస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

డ్రెయినేజీలు లేక నిలుస్తున్న మురుగు..

ఆయా కాలనీల్లో మురుగునీరు పోవడానికి సరైన డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడంతో ఖాళీ స్థలాల్లో మురుగు నీరు నిలిచి దుర్వాసన వెదజల్లుతుంది. ఇంట్లోని వృథా నీరు సైతం డ్రెయినేజీలు లేని కారణంగా ఇంటి ముందు కానీ, సమీపంలోని ఖాళీ స్థలాల్లో నిలుస్తుండడంతో దోమల ఉధృతి పెరిగి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం లేకపోలేదు. మురుగునీరు నిల్వ లేకుండా ప్రత్యామ్నాయం చూపాలని స్థానికులు వాపోతున్నారు.

శివారు కాలనీల్లో కానరాని సీసీరోడ్లు..

పట్టణంలోని శివారు కాలనీల్లో ఎక్కువ భాగం సీసీరోడ్లు నిర్మాణం జరుగలేదు. వర్షాకాలం వచ్చిందంటే చాలు మట్టి రోడ్లన్నీ గుంతలమయంగా మారుతుండడంతో కాలనీల ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. కాలనీల్లో నివాసాలు ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ సీసీరోడ్లు నిర్మాణాలు జరగడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. యూజీడీ పనులు ప్రారంభమైతేనే ఇక్కడ సమస్య తీరే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

సీసీరోడ్లు నిర్మించి సమస్య పరిష్కరించాలి



మా కాలనీలో సీసీరోడ్లు, డ్రెయినేజీల నిర్మాణం పూర్తి స్థాయిలో లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాము. నిధులు విడుదల చేసి సీసీ రోడ్లు త్వరగా వేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. వర్షం వస్తే చాలా అవస్థలు పడుతున్నాము.

– రవీందర్‌రెడ్డి, సూర్యవంశీకాలనీ

రాత్రి సమయంలో ఇబ్బందులు పడుతున్నాం



వర్షం కురిసినప్పుడు కాలనీలో ఏర్పడిన గుంతల్లో నీరు నిలిచిపోవడంతో రోడ్డుపై ఎక్కడ పెద్ద గుంతలు ఉన్నాయే తెలియక రాత్రి సమయంలో ప్రయాణించే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా కొత్త వారు ఈ గుంతల్లో పడే అవకాశం కూడా ఉంది. సీసీరోడ్లు వేసేలా అధికారులు చొరవ తీసుకోవాలి.

– వెంకన్న, హౌజింగ్‌బోర్డు కాలనీ

రోడ్డు విస్తరణ పనులు నాణ్యతతో చేపట్టాలి

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



నకిరేకల్ : రోడ్డు డివైడర్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్ : పట్టణంలో రూ.26కోట్లతో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో నాణ్యత లోపం లేకుండా చేపట్టాలని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కాంట్రాకర్‌ను ఆదేశించారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని బాబాసాహెబ్ గూడెం శివారులో జరుగుతున్న రోడ్డు డివైడర్ పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. పనులు జరుగుతున్న వేళల్లో వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని, పనులను వేగవంతం చేయాలన్నారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, కమిషనర్ బాలాజీ ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

కేతేపల్లి : మండలంలోని కొండకిందగూడెం గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కోట్ల ఉపేందర్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో అతడి కుటుంబ సభ్యులను శనివారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరామర్శించి ఉపేందర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అతడి కుటుంబానికి రూ.20వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట సర్పంచ్ గోలి మంజులవేణుమాధవరెడ్డి, ఉపసర్పంచ్ పెరిక ప్రభాకర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఫార్మా ఏర్పాటు పనులు నిలిపేదాకా ఉద్యమం



సమావేశంలో మాట్లాడుతున్న కర్నాటి మల్లేశం

చండూరు(గట్టుప్పల్) : గట్టుప్పల– పుట్టపాక గ్రామాల మధ్యలో నిర్మించతలపెట్టిన కాంతి ఫార్మా పరిశ్రమ పనులు నిలిపివేసే దాకా ఉద్యమం నిర్వహిస్తామని ఫార్మా వ్యతిరేక పోరాట అఖిలపక్ష కమిటీ కన్వీనర్ కర్నాటి మల్లేశం అన్నారు. శనివారం గట్టుప్పల్ మండలంలోని తేరటపల్లి గ్రామంలో అఖిలపక్ష ఫార్మా వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో రైతులు, వివిధ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తేరటపల్లి మాజీ సర్పంచ్ మలిగే శ్రీశైలం మాట్లాడుతూ.. తప్పుడు పత్రాలతో అనుమతి తెచ్చుకున్న ఫార్మా కంపెనీ అనుమతి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రైతు సహకార సంఘం డైరెక్టర్ అచ్చిన శ్రీనివాస్, సీపీఐ గట్టుప్పల మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్, వల్లూరి శ్రీశైలం, సీపీఎం నాయకులు బొట్ట శివకుమార్, గుర్రం కొండయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఆండాళ్ అమ్మవారి తిరునక్షత్రం



స్వామి అమ్మవార్లకు అభిషేకం చేస్తున్న అర్చకులు



పూజల్లో పాల్గొన్న భక్తులు

రామగిరి(నల్లగొండ) : పట్టణంలోని రామగిరి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శనివారం ఆండాళ్ అమ్మవారి తిరునక్షత్రం (జన్మదినం) వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి కలశ పూజలు, అభిషేకం నిర్వహించారు. అదే విధంగా ఊంజల్ సేవ ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

కళాశాలల్లో అధ్యాపకులను నియమించాలి



చండూరు : కస్తూరిబా గాంధీ పాఠశాలలో మాట్లాడుతున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

చండూరు : మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో అధ్యాపకులను నియమించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ అన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సైకిల్ యాత్ర శనివారం మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా వారు గురుకుల పాఠశాలను సందర్శించి, విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంఘం నాయకులు మాట్లాడారు. విద్యా సంస్థలు ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నా సబ్జెక్టు సంబంధించిన అధ్యాపకులను నియమించకపోవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. తక్షణమే కస్తూరిబా గాంధీ బాలికల కళాశాలలో అధ్యాపకులను నియమించాలని, లేనిపక్షంలో సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ లక్ష్మణ్, సైదా నాయక్, రమేష్ ,రవీందర్, జగన్‌నాయక్, సంపత్, చంద్, నవదీప్, శ్రవణ్, రాహుల్, తరుణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

నాంపల్లి : కస్తూరిబా గాంధీ బాలికల కళాశాలల్లో అధ్యాపకులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే అధ్యాపకులను నియమించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ డిమాండ్ చేశారు. ఆ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన సైకిల్ యాత్ర శనివారం మండల కేంద్రానికి చేరుకున్న సందర్భంగా బాలికల కళాశాలను సందర్శించి మాట్లాడారు. విద్యార్థులకు భోజనం వండటానికి వంట మనుషులు లేక విద్యార్థులే వంటచేసుకునే పరిస్థితి ఉందన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బొట్టు శివకుమార్, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ మురళీకృష్ణ, ఆకారపు నరేష్, రమావత్ లక్ష్మణ్, కొర్ర సైదానాయక్, రమేష్, రవీందర్, జగన్‌నాయక్, సంపత్‌చంద్, నవదీప్, శ్రావణ్, రాహుల్ ఉన్నారు.

పంచాయతీ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి



రామగిరి : తిప్పర్తిలో జీపీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలుపుతున్న ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

రామగిరి(నల్లగొండ) : గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చి వారిని రెగ్యులరైజ్ చేయాలని సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తిప్పర్తి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన 17వ రోజు నిరవధిక సమ్మెకు హాజరై సంపూర్ణ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు నన్నూరి వెంకటరమణారెడ్డి, మండల కార్యదర్శి మన్నెం భిక్షం, సీఐటీయూ మండల కన్వీనర్ భీమగాని గణేష్, యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కంచర్ల జానయ్య, చంద్రయ్య, మల్లయ్య, శ్రీనివాసాచారి, పీరయ్య, వెంకటమ్మ, ప్రమీల పాల్గొన్నారు.

మోకాళ్ల మీద నిలబడి కార్మికుల నిరసన

నకిరేకల్ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పట్టణంలో గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం 17వరోజుకు చేరింది. ఈ సమ్మెలో భాగంగా కార్మికులు మోకాళ్ల మీద నిలబడి నిరసన తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి శ్రీశైలం, మండల శాఖ అధ్యక్షుడు పల్స సైదులు, నాగరాజు, సోములు, అలివేలు పాల్గొన్నారు.

కట్టంగూర్ : గ్రామపంచాయితీ కార్మికుల మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేసి జీఓ నంబర్ 51ని సవరించాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేడి ప్రియదర్శిని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం 17వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆమె పాల్గొని కార్మికులకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో జీపీ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కత్తుల రామలింగయ్య, మండల ప్రధాన కార్యదర్శి పొన్న అంజయ్య, తాటి కొండయ్య, కానుగు వెంకన్న, కాసర్ల స్వప్న, శ్రీను, మల్లేష్, వెంకటయ్య, వినోద, మైసయ్య ఉన్నారు.

మర్రిగూడ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం 17వ రోజు కొనసాగింది. ఈ సమ్మెకు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మద్దతు తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బుట్ట శివకుమార్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు వట్టిపల్లి హనుమంతు, లింగయ్య, పోలెపల్లి రాములు, వెంకటయ్య, ముత్తమ్మ, భారమ్మ పాల్గొన్నారు.

జీపీ కార్మికుల వంటావార్పు

కనగల్ : తమ సమస్యలు పరిష్కరించాలని జీపీ కార్మికులు మండల కేంద్రంలో చేపట్టిన సమ్మె శనివారం 17వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెలో భాగంగా కార్మికులు కార్యాలయం ఎదుట వంటావార్పు నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కానుగు లింగస్వామి, సంఘం మండల అధ్యక్షుడు జిల్లా విజయ్, కొంగల నర్సింహ, కిరణ్, లింగయ్య, బాలమ్మ, శ్రీనివాస్‌రెడ్డి, క్రిష్ణయ్య, భిక్షం తదితరులున్నారు.

చండూరు : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కార్మికులకు కనీస వేతనం రూ.19వేలు ఇవ్వాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. మండల కేంద్రంలోని జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె శనివారం 17వ రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయగౌడ్, సీఐటీయూ మండల కన్వీనర్ మొగుదాల వెంకటేశం, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల సైదులు, భానావత్ సురేష్‌నాయక్, ఐఎన్‌టీయూసీ నాయకులు పాల్గొన్నారు.



నకిరేకల్ : మోకాళ్ల మీద నిలబడి నిరసన తెలుపుతున్న కార్మికులు



మర్రిగూడలో సమ్మె చేస్తున్న కార్మికులు

కేతేపల్లి : గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించి వారిని ఆదుకోవాలని టీపీసీసీ మాజీ కార్యదర్శి దైద రవీందర్, మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న కార్మికులకు శనివారం వారు వేర్వేరుగా మద్దతు తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు వేదాసు శ్రీధర్, కేతేపల్లి పీఏసీఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌యాదవ్, మహిళా అధ్యక్షురాలు ఎస్.మంగమ్మ, నాయకులు ఎ.మహేందర్‌రెడ్డి, కార్మికులు కోటయ్య, ఆశీర్వాదం పాల్గొన్నారు.

శాలిగౌరారం : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్మికులు స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద చేపట్టిన నిరవధిక సమ్మె శనివారానికి 17వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులు మండల కేంద్రంలో భిక్షాటన చేసి వినూత్న నిరసన చేపట్టారు.

మైనార్టీల అభివృద్ధికి సంక్షేమ పథకాల అమలు



బీఆర్‌ఎస్‌లో చేరుతున్న వారికి కండువాలు కప్పుతున్న మున్సిపల్ చైర్మన్ చినవెంకట్‌రెడ్డి

చిట్యాల : ముస్లిం మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలో పలువురు ముస్లింలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరగా వారికి ఆయన పార్టీ కండువా కప్పి ఆహ్వానించి మాట్లాడారు. పార్టీలో చేరిన వారిలో ఎండీ.ఇబ్రహీం, నూర్‌షాష, జహంగీర్, అక్బర్‌లతో పాటు మరో 20కుటుంబాలున్నాయి. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ మెండె సైదులు, నాయకులు గుండెబోయిన సైదులు, పోన్నం లక్ష్మయ్య, చంద్రకాంత్, కృష్ణ, జమీరోద్దీన్, బొందయ్య, షూకూర్, శేఖర్, నర్సింహ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఈవీఎం పనితీరుపై అవగాహన

కేతేపల్లి : మండలంలోని కేతేపల్లి, చీకటిగూడెం, ఉప్పలపహాడ్, కొప్పోలు, భీమారం గ్రామాల్లో ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునే ఓటరు యంత్రం(ఈవీఎం)ల పనితీరుపై గ్రామస్తులకు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఎస్.మధుసూధన్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో భీమారం సర్పంచ్ బడుగుల శ్రీనివాస్‌యాదవ్, డీటీ దివ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

శాలిగౌరారం : 18సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ విధిగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌ఓలు, డీఎల్‌ఓ సూపర్‌వైజర్లకు నిర్వహించిన శిక్షణలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్లు శ్రీకాంత్, సత్తార్, ఆర్‌ఐ నవీన్, ఏఎస్‌ఓ రాందాస్, బీఎల్‌ఓలు, బీఎల్‌ఓ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

నగదు, బియ్యం అందజేత

చిట్యాల : మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన ఎండీ హాఫీజ్ శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో మృతుడి కుటుంబానికి ఆ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకురాలు అంతటి పారిజాత 25కేజీల బియ్యంతో పాటు రూ.5వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కాటం సత్తయ్య, ఏనుగు రఘుమారెడ్డి, మారగోని యాదయ్య, సుధాకర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, అంజిరెడ్డి, జంగారెడ్డి, శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

చిట్యాల : పట్టణానికి చెందిన హమాలీ మేస్త్రీ పులిగిల్ల భిక్షం ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీంతో అతడి కుటుంబాన్ని శనివారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా కన్వీనర్ బోడ స్వామి పరామర్శించారు. అనంతరం మృతుడి కుమారుడు దిలీప్‌కు రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో బోడ ఊషయ్య, బోడ శ్రీనివాస్, కృష్ణ, విజయ్‌కుమార్, అశోక్, సురేష్, అర్జున్ పాల్గొన్నారు.

కళమ్మ మృతికి సంతాపం

రామగిరి(నల్లగొండ) : తిప్పర్తి మండలంలోని అనిశెట్టి దుప్పలపల్లి గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ దొంతం సంపత్‌రెడ్డి సతీమణి కళమ్మ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో కళమ్మ మృతదేహానికి ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి శనివారం సందర్శించి నివాళులర్పించారు. ఆయన వెంట పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, కార్యదర్శివర్గ సభ్యుడు సయ్యద్ హాషం, జిల్లా కమిటీ సభ్యులు ఎండీ.సలీం, నన్నూరి వెంకటరమణారెడ్డి, మండల కార్యదర్శి మన్నెం భిక్షం తదితరులు ఉన్నారు.

మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్రం విఫలం



నకిరేకల్ : ర్యాలీ నిర్వహిస్తున్న యూటీఎఫ్ నాయకులు

నల్లగొండ టౌన్ : దేశంలోని దళిత, గిరిజన మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల శివకుమార్ అన్నారు. మణిపూర్‌లో గిరిజన మహిళలపై జరిగిన దాడిని నిరసిస్తూ శనివారం సంఘం ఆధ్వర్యంలో స్థానిక గడియారం సెంటర్‌లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొంపల్లి భిక్షపతి, కొండేటి మురళి, కత్తుల రవన్న, శ్రీధర్, సురేష్, నరేష్, భాస్కర్, మల్లేష్ పాల్గొన్నారు.

దోషులను కఠినంగా శిక్షించాలి

కేతేపల్లి : మణిపూర్‌లో ఇద్దరు గిరిజన మహిళల పట్ల అనాగరికంగా ప్రవర్తించిన దోషులను కఠినంగా శిక్షించాలని టీపీసీసీ మైనారిటీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండీ.యూసుఫ్‌జానీ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మహిళపై దాడులు, అత్యాచారాలతో మణిపూర్ రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపుతప్పాయన్నారు.


నాంపల్లి : మణిపూర్‌లో మహిళలపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ.. భారత దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, ఐద్వా మండల అధ్యక్షురాలు ఎస్‌కే సైదాబేగం, లలిత, సునీత, రోజారాణి, సుమలత, వైష్ణవి, తస్లీమా, చంద్రకళ, షాకేరా ఉన్నారు.

నకిరేకల్ : మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసీ మహిళలను నగ్నంగా ఊరేగించి సామూహిక లైంగిక దాడి చేసి హత్య చేయడం దారుణమని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలో సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ల వెంకటేషం, సంఘం నాయకులు శేఖర్, యాట మధుసూదన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మురళయ్య, సరళ, శ్రీలత, నర్సింహామూర్తి, శ్రీనివాస్, తిరుమలయ్య, వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో..

మణిపూర్ ఘటనపై పట్టణంలో ఐద్వా ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడగు ప్రభావతి, ప్రతినిధులు నాగమణి, ఇందిర, శశికళ, లక్ష్మమ్మ, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

స్వీపర్లకు కనీస వేతనం ఇవ్వాలి



సమ్మెలో పాల్గొన్న స్వీపర్లు, నాయకులు

నల్లగొండ టౌన్ : ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని జెడ్పీ కార్యాలయం ఎదుట స్వీపర్లు చేస్తున్న నిరవధిక సమ్మె శనివారం 27వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. అతి తక్కువ వేతనంతో స్వీపర్లు సేవలందిస్తున్నారని, సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్వీపర్ల సంఘం నాయకులు చెన్న క్రిష్ణయ్య, ఎండీ అజీం, కృష్ణవేణి, ఎస్‌డీ ఇస్మాయిల్, డి.పద్మయ్య, సీహెచ్ నాగయ్య, చెన్నయ్య, ఎల్లమ్మ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

వన్‌టౌన్ సీఐగా సత్యనారాయణ బాధ్యతల స్వీకరణ



సత్యనారాయణ, సీఐ

నల్లగొండ క్రైం : పట్టణ వన్‌టౌన్ సీఐగా గంగాని సత్యనారాయణ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఆయన సైబరాబాద్‌లో విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ప్రస్తుతం వన్‌టౌన్‌లో పనిచేసిన సీఐ రౌతు గోపి ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేశారు.

ఘనంగా దాశరథి కృష్ణమాచారి జయంతి

రామగిరి(నల్లగొండ) : జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో దాశరథి కృష్ణమాచారి 99వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కృష్ణమాచారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి మాట్లాడారు. నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా తన రచనల ద్వారా ప్రజలను చైతన్యం చేసిన కలం యోధుడు కృష్ణమాచారి అని కొనియాడారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి.బాలమ్మ, గ్రంథాలయ సిబ్బంది ఎస్.నర్సిరెడ్డి, కట్ట నాగయ్య, పాఠకులు పాల్గొన్నారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కనగల్ : కేంద్రంలోని ప్రధాని మోదీ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు కొర్వి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని జి యడవల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ బలోపేతం కోసం సరిహద్దుల్లోని సైనికుల వలే పనిచేయాలన్నారు. 9ఏళ్ల పాలనలో పీఎం మోదీ ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు నేరుగా వెళ్లి వివరించాలన్నారు. ఆయన వెంట నాయకులు పాలోజు భిక్షమాచారి, జిల్లా శేఖర్, భిక్షం, మోహన్‌బాబు, శివాజీ, నాయకులు తదితరులున్నారు.